క్లుప్తంగా

బాధితులకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం



ఎమ్మెల్యే తరఫున బాధిత కుటుంబ సభ్యులకు డబ్బు అందిస్తున్న నాయకులు

కనగానపల్లి: మండలంలోని నెమలివరంలో ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందిన ఈడిగ వీరాంజనేయులు కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి రూ.50 వేల ఆర్థిక సాయం అందించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మంగళవారం జెడ్పీటీసీ సభ్యుడు మారుతీప్రసాద్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులకు సాయం అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల నాయకులు గంగుల సుధీర్‌రెడ్డి, పెద్దిరెడ్డి, శ్రీనివాసులు, సుధాకర్‌రెడ్డి, పోతలయ్య, నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

కదిరి అర్బన్: పట్టణంలోని రాణిపేట మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మంగళవారం గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా వ్యాసరచన, వృక్తృత్వ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. మండల విద్యాధికారి చెన్నకృష్ణ, ప్రధానోపాధ్యాయులు జనార్దన్, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు త్రిమూర్తి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాలను వినియోగించుకుని జ్ఞానం పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి క్రిష్ణకిషోర్‌రెడ్డి, సిబ్బంది చాంద్‌బాషాతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

రైతుకు పాము కాటు

ధర్మవరం రూరల్: మండలంలోని తుంపర్తి గ్రామానికి చెందిన రైతు ఓబిరెడ్డి తన పొలంలో పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు పాము కాటేసింది. కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం ఓబిరెడ్డిని ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ నుంచి మెరుగైన చికిత్స కోసం అనంతపురం ఆసుపత్రికి తరలించారు.

క్రీడా సామగ్రి వితరణ



పాఠశాలకు టేబుల్ టెన్నిస్ బోర్డు, సామగ్రి అందిస్తున్న పూర్వ విద్యార్థులు

ధర్మవరం అర్బన్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు మంగళవారం పూర్వ విద్యార్థులు టేబుల్ టెన్నిస్ బోర్డు, బ్యాట్లు, బాళ్లు అందించారు. 1974-79 సంవత్సరాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు నరేంద్రరెడ్డి, సుబ్రమణ్యం, ప్రసాద్, మునిరత్నం, ముకుందనాయుడు, రామకృష్ణ, రామ్మోహన్ తదితరులు హెచ్‌ఎం శైలజ సమక్షంలో పాఠశాలలోని విద్యార్థుల కోసం టేబుల్ టెన్నిస్ బోర్డు, బ్యాట్స్, బాల్స్ అందించారు. హెచ్‌ఎం మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు పాఠశాలకు క్రీడా పరికరాలు అందించడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో హిందీ పండిట్ వేణుగోపాలాచార్యులు, ఉపాధ్యాయులు, పీఈటీ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు

కనగానపల్లి: ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు లిప్‌పై రెండు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించినట్లు ఎంఈఓ అరుణమ్మ తెలిపారు. ఆంగ్ల విద్యా బోధనపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కనగానపల్లి, రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 శ్రీదేవి, పలు పాఠశాల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి మళ్లీ జగనన్నే రావాలి

● ఎమ్మెల్యే సిద్దారెడ్డి



నల్లచెరువు: పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి



సంక్షేమ పథకాల లబ్ధి బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు, ప్రజలు

ఎన్పీకుంట: పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలన్నా.. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలన్నా మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నను గెలిపించుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి పిలుపునిచ్చారు. ధనియానిచెరువు సచివాలయంలో మంగళవారం నిర్వహించిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సచివాలయ పరిధిలో జరిగిన అభివృద్ధి, అమలు పరిచిన సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును నాయకులు, అధికారుల సమక్షంలో ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సచివాలయ పరిధిలో వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల కోసం సుమారు రూ.37 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. అనంతరం నాయకులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈటెరాము, మండల కన్వీనర్, ఎంపీటీసీ కొత్తరంగారెడ్డి, స్థానిక సర్పంచ్ దిల్షాద్, ఎంపీడీఓ ఆదినారాయణ, ఈఓఆర్డీ మనోహర్, ఎంపీటీసీ సభ్యుడు తిమ్మారెడ్డి, ఉపసర్పంచ్ భాస్కర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆదినారాయణరెడ్డి, వాటర్‌షెడ్ చైర్మన్లు కృష్ణారెడ్డి, ఓబుళరెడ్డి, సచివాలయ కన్వీనర్లు శేఖర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, మార్కెట్‌యార్డ్ డైరెక్టర్లు జయరామిరెడ్డి, పురుషోత్తంరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మన్ రాఘవయ్య, మైనారిటీ నాయకులు షామీర్‌బాషా, అల్లాబక్షు తదితరులు పాల్గొన్నారు.

తలుపుల: మండలంలోని ఉడమలకుర్తి గ్రామ సచివాలయంలో 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' అనే కార్యక్రమం నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకులు వెంకటపతినాయుడు, బ్రహ్మానందరెడ్డి, మాస్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సుమారు రూ. 18 కోట్ల లబ్ధి పొందిన వారి జాబితా పొందుపరిచిన డిస్ ప్లే బోర్డు ఎమ్మెల్యే సిద్దారెడ్డి ఆవిష్కరించారు. పార్టీ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పయాజ్ అహమ్మద్, ఎంపీపీ రఫీనాయక్, సర్పంచ్ అనూష, మాజీ సర్పంచ్‌లు పురుషోత్తంరెడ్డి, భాస్కర్‌రెడ్డి, బీసీ సెల్ రాజు, బయపురెడ్డి, శంకర్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ మహమ్మద్ పీర్, మౌలా పాల్గొన్నారు.

గాండ్లపెంట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడప గడపకూ వెళ్లి లబ్ధిదారులకు వివరించాలని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని కురుమామిడి పంచాయతీ రెక్కమాను గ్రామ సచివాలయ పరిధిలో సంక్షేమ, అభివృద్ధి పథకాల బోర్డును ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ రెక్కమాను సచివాలయ పరిధిలో రూ.26 కోట్లు డీబీటీ ద్వారా లబ్ధిదారుల ఖాతాలో వేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రామానాయక్, నాయకులు గోపాల్‌నాయక్, ఖాజావలీ, ఆంజనేయులునాయక్, బాలక్రిష్ణానాయక్, ఆర్బీకే చైర్మన్ శంకర్‌నాయుడు, క్రిష్టారెడ్డి, ప్రతాపరెడ్డి, ఎంపీపీ తాతం జగన్మోహన్, సర్పంచ్‌లు సుధాకర్, శాంతమ్మ, నాగభూషణంరెడ్డి, కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు భాస్కరరెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రవీంద్రానాయక్ తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి మండలంలో..

పుట్టపర్తి అర్బన్: ప్రజా సంక్షేమం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా మళ్లీ రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మండల కన్వీనర్ నరసారెడ్డి పేర్కొన్నారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని పుట్టపర్తి మండలం చెర్లోపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెర్లోపల్లి గ్రామానికి గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.22.10 కోట్ల లబ్ధి చేకూరినట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ లీలావతి, మండల సమైఖ్య అధ్యక్షురాలు పుష్పావతి, సెక్రటరీ మహేంద్ర, నాయకులు గోవిందరెడ్డి, నాగరాజు, సుబ్బిరెడ్డి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

తనకల్లు: పేదల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. మండల పరిధిలోని తవళం గ్రామ సచివాలయంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తవళం గ్రామ సచివాలయం పరిధిలో నాలుగున్నరేళ్లలో రూ. 25.30 కోట్లు ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. అనంతరం నాయకులతో కలిసి గ్రామంలో పార్టీ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, ఈఓఆర్డీ ఆనందయ్య, నాయకులు శ్రీహరిరెడ్డి, సర్పంచలు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నల్లచెరువు: పి. కొత్తపల్లి సచివాలయంలో మంగళవారం 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' అనే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి పాల్గొన్నారు. సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఎంపీపీ రమణారెడ్డి, కన్వీనర్ హైదర్‌వలి, వైస్ ఎంపీపీ నారాయణస్వామి, సీనియర్ నాయకులు, నిరంజన్‌రెడ్డి, సర్పంచ్ శ్రీనాథ్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, టెంపుల్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, మాజీ చైర్మన్ ఆనంద్‌రెడ్డి, నాయకులు రమణారెడ్డి, రామిరెడ్డి, హైటెక్ రమణ నాయక్, సానే హరినాథ్‌రెడ్డి, దినేష్‌రెడ్డి, నాగభూషణ, అంజనప్ప నాయక్, తదితరులు పాల్గొన్నారు.

నేడు డి.చెర్లోపల్లిలో 'వై ఏపీ నీడ్స్ జగన్'

బత్తలపల్లి: డి.చెర్లోపల్లి సచివాలయ పరిధిలో బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు 'వై ఏపీ నీడ్స్ జగన్' నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి తెలిపారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

రాష్ట్రంలో పారదర్శక పాలన



జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, నాయకులు

చెన్నేకొత్తపల్లి: వైఎస్సార్‌సీపీ అధికారంలోకొచ్చిన తర్వాత పారదర్శక పాలన సాగుతోందని ఎంపీపీ అంజలి, జెడ్పీటీసీ గోవిందరెడ్డి తెలిపారు. రాష్ట్రంలో మళ్లీ జగనన్నే వస్తేనే సంక్షేమ పాలన కొనసాగుతుందన్నారు. మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గంగినేపల్లి సచివాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సచివాలయం వద్ద సంక్షేమ పథకాల బోర్డును, పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, సర్పంచు శాంతమ్మ, నాయకులు అనిల్ రెడ్డి, మనేరు నరసింహులు, సన్నాయప్ప తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయండి



బోధనను పరిశీలిస్తున్న ఎంఈఓ సుధాకర్‌నాయక్

బత్తలపల్లి: ఈ నెల 28 నుంచి జరగనున్న సమ్మేటివ్-1 పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని ఎంఈఓ సుధాకర్‌నాయక్ సూచించారు. మంగళవారం మండలంలోని వెంకటగారిపల్లి, అనంతసాగరం, యం.చెర్లోపల్లి, బత్తలపల్లి నార్త్, బత్తలపల్లి మెయిన్ పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఆయా పాఠశాలల్లో రెండో సెమిస్టర్ పాఠ్య పుస్తకాలు ప్రతి విద్యార్థి వద్ద ఉండాలన్నారు. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం సిలబస్ తప్పకుండా పూర్తి చేసి ఉండాలన్నారు. అనంతసాగరం ప్రాథమిక పాఠశాలలో జగనన్న గోరుముద్ద మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. విద్యా ప్రమాణాలను పరిశీలించారు. బత్తలపల్లి నార్త్ పాఠశాలలో టోఫెల్ విధానంలో జరుగుతున్న బోధన తీరుపై ఉపాధ్యాయులను అడిగి ఆయన తెలుసుకున్నారు.

24 వరకూ శిక్షణ

బత్తలపల్లిలోని బాలికల ఉన్నత పాఠశాలలో ముదిగుబ్బ, తాడిమర్రి మండలాలకు సంబంధించి పాఠశాలల్లో 6,7, 8 తరగతులను బోధించే ఉపాధ్యాయులకు లర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాం 24వ తేదీ వరకూ నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ చాముండేశ్వరి తెలిపారు. ఎంఈఓలు, ఉపాధ్యాయులు పాల్గొనన్నట్లు తెలిపారు.

అందరికీ సంక్షేమ పథకాలు

కదిరి అర్బన్: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు సీఎం వైఎస్ జగన్ అందిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని రాచువారిపల్లి తండా నుంచి వీరేపల్లి పేటవరకు రూ. 1.40 కోట్లతో నూతనంగా వేసిన తారురోడ్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దశాబ్దకాలంగా రోడ్డు సౌకర్యానికి నోచుకోని నియోజకవర్గంలోని 150 గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించి ప్రజలకు అత్యవసర సేవలు (108,104) అందేలా చేశామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తన తండ్రి ఆశయాలను దృష్టిలో పెట్టుకుని పాలనలో రెండడుగులు ముందున్నారని చెప్పారు. చంద్రబాబు 14 ఏళ్ల పాలనలో అభివృద్ధి కాగితాల్లో మాత్రమే కనిపిస్తుందన్నారు. ఆయన పాలనంతా దోచుకోవడం, దాచుకోవడం జరిగిందన్నారు. మళ్లీ అడ్డదారుల్లో గద్దెనెక్కాలని శతవిధాల ప్రయత్నం చేస్తున్నాడని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుని మరిన్ని సంక్షేమ పథకాలు సాధించుకుందామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, సర్పంచ్ చలపతినాయక్, అగ్రీ అడ్వయిజరీ జిల్లా బోర్డు మెంబర్ సుధీర్‌రెడ్డి, మండల కన్వీనర్ ప్రకాష్, మాజీ సర్పంచులు పట్నం గంగిరెడ్డి, యువజన విభాగం రాష్ట్ర పధాన కార్యదర్శి మణికంఠనాయక్, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, హనుమంతరెడ్డి, వెంకటసాయిరెడ్డి, జైనుల్లా తదితరులున్నారు.

నాణ్యమైన వైద్య సేవలు అందించండి



మాట్లాడుతున్న ఎంపీపీ రాము

ఎన్పీకుంట: ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఎంపీపీ ఈటెరాము, ఎంపీడీఓ ఆదినారాయణ వైద్యాధికారులకు సూచించారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్‌డీసీ చైర్మన్, ఎంపీపీ అధ్యక్షతన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆసుపత్రి అభివృద్ధికి ప్రభుత్వం రూ.1.75 లక్షలు మంజూరు చేసిందని వైద్యాధికారులు తెలిపారు. వీటితో ఆసుపత్రిలో అవసరమయ్యే 4 బీపీ మెషీన్‌లు, 4 మంచాలు, బెడ్లు, అవసరమయ్యే స్టేషనరీ, రక్త పరీక్ష పరికరాలు నిల్వ ఉంచే ఫ్రీజర్, నెబులైజర్, కుర్చీలు, బల్లలు కొనుగోలుకు నివేదికలు సిద్ధం చేసి, తీర్మానించారు. అనంతరం ఆసుపత్రిలోని పలు గదులను వారు పరిశీలించారు. రాత్రి సమయాల్లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఆదినారాయణ, వైద్యాధికారిణి డాక్టర్ ఆసియా, వైద్య సిబ్బంది శాంతమ్మ, రమేష్‌రెడ్డి, ప్రకాశ్, విజయ్‌భాస్కర్, నాగప్రభ తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ కమిటీ ఎన్నిక



మాట్లాడుతున్న రాష్ట్ర సహాయ కార్యదర్శి

కదిరి టౌన్: పీడీఎస్‌యూ పట్టణ కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. స్థానిక ఎన్‌జీఓ హోంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. 9 మందితో ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా ఎస్.ఎబినేజర్, కార్యదర్శిగా టి.చంద్రాయుడు, సహాయ కార్యదర్శి కుపేంద్ర, ఉపాధ్యక్షుడిగా ఎస్.షాహుల్, కోశాధికారిగా జగన్మోహన్, కార్యవర్గ సభ్యులుగా సురేంద్ర, సోము, సింహాద్రి, బాలు ఎన్నికయ్యారు. అనంతరం పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఉపాధ్యక్షులు ఎం.అంకన్న, ఎస్.జునైత్ బాష మాట్లాడుతూ కదిరి నియోజవర్గంలో నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

యూటీఎఫ్ మండల కమిటీ ఎంపిక

రామగిరి: మండలంలోని గంతిమర్రిలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) రామగిరి మండల శాఖను మంగళవారం ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగిరి మండల అధ్యక్షుడిగా బాలకొండ శివయ్య, గౌరవ అధ్యక్షుడిగా గోపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా పద్మజ, వెంకటశివారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వినయ్‌కుమార్‌రెడ్డి, కోశాధికారిగా రామకృష్ణారెడ్డి, జిల్లా కౌన్సిలర్లుగా చంద్రశేఖర్, మల్లేష్, సురేష్, ప్రసాద్, తులశమ్మ, మల్లికార్జున, విజయ్, నాగశేన కుమార్, ఉమామహేష్ తదితరులను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

మొబైల్ ఫోన్ అప్పగింత

నల్లచెరువు: మండల కేంద్రానికి చెందిన నిర్తార్ అనే యువకుడు మంగళవారం రోడ్డుపై తన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందజేశాడు. ఏఎస్ఐ షెక్షావలి స్పందించి సిగ్నల్ ఆధారంగా మొబైల్‌ను గుర్తించారు. గంట వ్యవధిలోనే బాధితుడికి అందజేశారు. పోలీసులకు నిర్తార్ కృతజ్ఞతలు తెలిపాడు.

అక్కదేవతలకు విశేష పూజలు



పూజలందుకున్న అక్కదేవతలు

అమడగూరు: మండలంలోని పూలకుంటపల్లిలో మంగళవారం అక్కదేవతలకు పూజలను ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దల నిర్ణయం మేరకు ప్రతి ఏటా అక్కదేవతలకు నిర్వహించే పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి పాల్గొన్నారు. పసుపు, కుంకుమతో పాటుగా నూతన వస్త్రాలను అక్కదేవతలకు సమర్పించి, తడి బట్టలతో పూజల్లో పాల్గొన్నారు. గ్రామస్తులు భక్తులకు అన్న ప్రసాదాలను పంచిపెట్టారు.

అంకాలమ్మకు..

బత్తలపల్లి: బత్తలపల్లిలోని అంకాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అర్చకులు నగేష్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సాకే కిరణ్‌కుమార్‌తో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ దేవతకు..



ప్రత్యేక అలంకరణలో ముత్యాలమ్మ

ధర్మవరం రూరల్: మండల పరిధిలోని చిగిచెర్ల గ్రామంలో మంగళవారం కార్తీక మాసం సందర్భంగా మారెమ్మ, ముత్యాలమ్మ దేవతలకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవార్లను పలు రకాల పుష్పాలు, వెండి ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు చేశారు. ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. మారెమ్మ దేవత, ముత్యాలమ్మ దేవతలను దర్శించుకోవడానికి గ్రామస్థులు తరలివచ్చారు.

విద్యా సామగ్రి పంపిణీ



విద్యార్థులతో దాతలు

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తి మండలం వెంగళమ్మ చెరువు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శ్రీవాణి బ్లోసమ్స్ ట్రస్ట్ ప్రతినిధులు విద్యాసామగ్రి అందజేశారు. మంగళవారం పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న 110 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, పలకలు, పెన్నులు, స్వీట్లు అందజేశారు. ట్రస్ట్ చైర్మన్ శ్రీవాణి మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. బాగా చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్, లలితా జవహరిలాల్, సాయి అఖిల, తదితరులున్నారు.